# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిస్

బి.ఎస్.ఎన్.ఎల్. (రిజిష్టర్ నెం. 4906)

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్.

సర్క్యులర్ నెం.20/2025 | తేది. 07-07-2025

డియర్ కామ్రేడ్స్.

## కృతజ్ఞతలు

### తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశము మరియు సెమినార్ (బి.ఎస్.ఎన్.ఎల్. టుడే - టుమారో)

తేది. 05-07-2025 రోజున హైదరాబాద్‌లోని ఆస్మాన్ మహల్ ఆడిటోరియంలో కా॥ బి. సునిత గారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడినది. ఈ కార్యక్రమం జెండావందనముతో ప్రారంభించడమైనది. మొదట మన జాతీయ జెండాను కా॥ బి. సునిత గారు పతాకావిష్కరణ చేశారు. తర్వాత ఎన్.ఎఫ్.టి.ఇ. జెండాను కా॥ జె. లక్ష్మయ్య, ఎ.సి.ఎస్. గారు మరియు కా॥ బి. గీత, జిల్లా కార్యదర్శి సర్కిల్ ఆఫీస్ గార్లు ఆవిష్కరించారు.

ఆ తరువాత సమయాభావం వలన సెమినార్‌ను ప్రారంభించడమైనది. దీనికి మన సి.జి.ఎం. గారైన శ్రీ జి. రత్నకుమార్ గారు, మరియు శ్రీ చంద్రశేఖర్, పి.జి.ఎం., హెచ్.టి.డి. గార్లు ముఖ్య అతిధులుగా హాజరైనారు. వారికి మిగతా కార్యక్రమాలు వుండటంచే, ఉ॥ 10.30 గంటలకే సెమినార్‌ను మొదలు పెట్టడం జరిగినది. ఈ సెమినార్‌కు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి ప్రతినిధులు సకాలంలో విచ్చేసి సభను జయప్రదం చేసినందుకు కృతజ్ఞతలు. అదే విధంగా కా॥ సురేష్ సర్కిల్ కార్యదర్శి, (స్నేహ), కా॥ రాజారాం, సి.ఎస్. సేవా బి.ఎస్.ఎన్.ఎల్, కా॥ ఎ. నాగేంద్రబాబు సర్కిల్ కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ గార్లు మరియు డి.జి.ఎం. అడ్మిన్ సర్కిల్ ఆఫీస్ గార్లు కూడా హాజరై ప్రసంగించారు. ముఖ్యంగా మన సి.జి.ఎం. గారు సెమినార్‌ను ఉద్దేశించి, ప్రసంగిస్తూ బి.ఎస్.ఎన్.ఎల్.లో టెక్నాలజీ డెవలప్‌మెంట్ చాలా స్పీడ్‌గా వెలుతున్నది. దానిని అలవర్చుకొనుటకు మనందరము సిద్ధంగా ఉండాలని సూచించారు. అదే విధంగా పి.జి.ఎం. హెచ్.టి.డి. గారు కూడా అదే వరుసలో మాట్లాడినారు. సర్కిల్ యూనియన్ ముఖ్య అతిథులందరినీ శాలువలతో సత్కరించినది. మహబూబ్‌నగర్ జిల్లా కామ్రెడ్ల మన సి.జి.ఎం. గారిని శాలువతో సత్కరించారు. కా॥ సునిత గారి తుది పలుకులతో సెమినార్ ముగిసినది. భోజన విరామం తర్వాత మన సర్కిల్ కార్యవర్గ సమావేశము మొదలైనది. ముందుగా సర్కిల్ కార్యదర్శి గారు మాట్లాడుతూ ఇప్పటి వరకు వార్షిక సమావశములు జరపని జిల్లాలు మహబూబ్‌నగర్, వరంగల్ మరియు నల్గొండ వారు వారి వార్షిక సమావేశాలు తొందరలో నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా 3వ వేజ్ రివిజన్ పరిస్థితి కూడా సవివరంగా తెలియజేశారు. అయినా సభ్యులు సంతోషంగా లేరు. కారణం చాలా మంది గ్రూప్-డి వారు స్టాగ్నేషన్లతో బాధపడుట. సమావేశమునకు వచ్చిన జిల్లా కార్యదర్శులు కూడా అందరు తమ తమ జిల్లాలోని సమస్యలు మరియు సర్కిల్ లెవల్‌లో పెండింగులో వున్న సమస్యల గురించి తెలియజేశారు. వాటికి సర్కిల్ కార్యదర్శి గారు సరియైన సమాధానాలు ఇచ్చారు.

ఈ సమావేశములు సజావుగా జరగడానికి కొందరు ఆర్థిక సహాయం చేశారు. వారు కా॥ సాలమెన్‌రాజు (రూ. 4000) కా॥ యు. పోతరాజు, సర్కిల్ ఆఫీస్ (రూ.1000), కా॥ పి. రమేష్, విశ్రాంత జె.ఇ. (రూ.5000), కా॥ ఎం. శ్రీనివాస్ మరియు కా॥ అంబరీష్ గార్లు (రూ. 5000)లు సర్కిల్ యూనియన్‌కు ఆర్థిక సహాయం చేశారు. వారికి సర్కిల్ యూనియన్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నది.

ఈ సమావేశాలు హుందాగా జరగడానికి సహకరించిన వారందరికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. వారిలో ముఖ్యంగా కా॥ జె. లక్ష్మయ్య, కా॥ మల్లేష్, కా॥ జి.కె. హనుమంతరావు, కా॥ రాజేంద్రకుమార్, కా॥ గోపాల కృష్ణ, కా॥ ప్రసన్న, కా॥ శ్రీనివాస్, కా॥ కిషన్, కా॥ ముత్యాలు, మరియు కా॥ సాధిక్ మియా మొదలగు వారు ఉన్నారు. మన సర్కిల్ అధ్యక్షులు అయిన కా॥ బి. సునితా గారు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా చాలా సహకరించారు. వారికి ధన్యవాదములు. ముఖ్యంగా అధిలాబాద్ నుండి ఇద్దరు మహిళా కార్మికులు ఉదయం 5.30 గంటలకే హైదరాబాద్‌కు చేరి ఈ కార్యక్రమాలలో పాలుపంచుకున్నారు. వారు వయస్సుకు చిన్నవారైనా వారికి సర్కిల్ యూనియన్ అభినందిస్తున్నది. ఈ సమావేశాలు సా॥ 5.00 గంటల వరకు జరిగినవి. చివరగా మన సర్కిల్ అధ్యక్షులు కా॥ బి. సునిత గారి వందన సమర్పణతో సమావేశాలు ముగిసినవి.

సమయం తక్కువగా వుండుటచే సెమినార్‌పై మన సభ్యులు తమ అభిప్రాయాలను అతిథుల ముందు ఉంచలేక పోయారు, దానికి చింతిస్తున్నాము. దీన్ని సహృదయంతో పరిగణలోనికి తీసుకోగలరని విజ్ఞప్తి. ఏది ఏమైనా మీరందరు ఉ॥ 10.00 గంటల వరకే సమావేశానికి వచ్చి మన సమావేశాన్ని జయప్రదం చేసినందుకుమీ అందరికీ కృతజ్ఞతలు మరియు విప్లవాభివందనములు తెలియజేస్తున్నాను.

భవదీయుడు,

ఎ. రాజమౌళి

(కా॥ ఎ. రాజమౌళి)

సర్కిల్ కార్యదర్శి, ఎన్.ఎఫ్.టి.ఇ.తెలంగాణ

ఎన్.ఎఫ్.టి.ఇ. జిందాబాద్ - కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి - లాంగ్ లివ్ బి.ఎస్.ఎన్.ఎల్.

Scanned With Scanner App Lite